# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి నాయకులు.



పరకాల జులై 23 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం పరకాల రూరల్ మండలం అలియాబాద్ గ్రామ వాస్తవ్యులు డ్యాక సాంబయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబసభ్యలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తీలియజేసి ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి జంగిలి రాజేందర్ రావు సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి,పరకాల మండల కోశాధికారి ఏ. లింగయ్య గ్రామ మాజీ సర్పంచ్ దేవేందర్ రావు,ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి భయ్యా పైడి ఆత్మకూర్ మండల ఉపాధ్యక్షులు పూజారి రవి, పీసాల సాంబయ్య బూత్ అధ్యక్షులు ఏ. శ్రీను, నాయకులు సంజీవరావు, వెంకటేశ్వర్ రావు, బాబు రావు, సత్యనారాయణ రావు, నాగేశ్వర్ రావు, రాజేశ్వర్ రావు,ప్రకాష్ రావు, రాజావీరు, రాజు,నర్సయ్య, రాజయ్య,రాచర్ల నరేష్, యాద కుమార్,కుక్కమూడి కిరణ్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ.


**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి జూలై 23 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో 12 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే అంగన్వాడి భవన నిర్మాణానికి బుధవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ స్టేట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గా బక్క దానయ్య

**-ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగల సమస్యలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్, హక్కుల కోసం కృషి చేస్తా : బక్క దానయ్య**



హనుమకొండ, జూలై 23(వుదయం ప్రతినిధి) : సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదు లో మన తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. స్టేట్ జనరల్ సెక్రెటరీ గా నన్ను ఏకిగ్రీవంగా ఎన్నుకున్నందుకు, సభను సక్సెస్ చేసిన తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (Regd.No.202 of 2010) సభ్యులందరికీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బక్క దానయ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దానయ్య మాట్లాడుతూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ కోసం మన జాతీయ హక్కుల కోసం ఏటువంటి పోరాటయినాకైనా సిద్ధంగా ఉంటానని తెలిపారు. గతంలో ఎన్పిడీసీఎల్ కంపెనీకి ప్రధాన కార్యదర్శి గా పని చేశాను. ప్రస్తుత%శీ% హన్మకొండ రూరల్ ఏడిఈ గ విధులు నిర్వహిస్తునని వారు అన్నారు. ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగల సమస్యల గురించి నిరంతరం పని చేస్తున్నాను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నుకోవడానికి సహకరించిన రాష్ట్ర అధ్యకుడు అరేవల్లీ మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంపెనీ కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు, డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం రోజున హనుమకొండ కి వస్తున్న క్రమంలో అసోసియేషన్ మిత్రులు స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రౌతు రమేష్, స్వదేశ్,చలపతి, కుమారస్వామి, కృష్ణ ,కుమారస్వామి, రాజయ్య, జడల రవి, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల డిపోలో మహాలక్ష్మి సంబరాలు

**-డిపో మేనేజర్ మనోహర్**



కోరుట్ల జూలై 23 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని ఈ మేరకు మహాలక్ష్మి పథకం విజయవంతం కావడంపై రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు జరుపుతున్నట్లు వైస్ చైర్మన్ అండ్ ఎండి తెలిపారు ఆర్టీసీ ఎండి ఆదేశాల మేరకు కోరుట్ల డిపోలో మహాలక్ష్మి సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు అందులో భాగంగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ జివాకర్ రెడ్డి ని ఆహ్వానించడం జరిగిందని అలాగే ప్రతిరోజు ఉద్యోగాలకు వెళ్లే మహిళలు విద్యార్థులు కూరగాయలు అమ్మే మహిళలు ను సత్కరించి వారికి బహుమతులు అందజేయడం జరిగిందని విద్యార్థులతో మహాలక్ష్మి పథకంపై వ్యాస రచన పోటీలను కూడా నిర్వహించడం జరిగిందన్నారు అందులో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగిందన్నారు అలాగే మహిళలు మహాలక్ష్మి పథకంపై వారి యొక్క సందేశాన్ని చాలా చక్కగా వారి మాటల్లో వివరించడం జరిగిందని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల డిపో మహిళా ఉద్యోగులు ఆఫీస్ ట్రాఫిక్ గ్యారేజ్ సూపర్వైజర్ లు సెక్యూరిటీ సిబ్బంది బస్టాండ్ లోని ప్రయాణికులు పాల్గొన్నారు

# జూరాల ప్రాజెక్టు ను సందర్శించిన డీఐజీ చౌహాన్



గద్వాల జూలై 23 (వుదయం ప్రతినిధి) జూరాలకు వరద ఉధృతి కారణంగా నదీ పరీ వాహక గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఐజీ చౌహాన్ సూచించారు. బుధవారం ఆయన గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి జూరాల ప్రాజెక్టును సందర్శించి పరిశీలించారు. జూరాల ప్రాజెక్టుకు వరద నీరు పెరగడం వల్ల నదీ పరివాహక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గద్వాల, వనపర్తి జిల్లాల్లో చెరో ఆరు గ్రామాలు ముంపుకి గురి అయే అవకాశాలు ఉన్నందున జిల్లా అధికారులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

# వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం




జులై 23 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన బంద్ విజయవంతం చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ దమ్మపేట మండల కార్యదర్శి బత్తుల సాయి, మురహరి రఘు, కొలికి పోగు ఏసుబాబు పానుగంటి గణేష్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని,ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో ఉంటున్న గురుకులాలకు పక్కా భవనాలను నిర్మించి ఇవ్వాలని, సంక్షేమ హాస్టల్లో డైనింగ్ హాల్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ ఎంఈఓ ,డీఈవో, పోస్టులను భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టల్స్ లో సమయానుకూలంగా డైట్ బిల్స్ ని చెల్లించాలని, ప్రతినెల కాస్మోటిక్ చార్జీలను విద్యార్థులకు అందించాలని, శిధిలవస్థలో ఉన్న పాఠశాల బిల్డింగ్స్ ప్లేస్ లో నూతన భవనాల నిర్మించాలని, రేష్నలైజేషన్ పేరుతో పాఠశాలల ఎత్తివేతలను ఉపసంహరించుకోవాలని, తదితర డిమాండ్లతో చేపట్టడం జరిగిందని గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ప్రభుత్వ విద్యను పటిష్టం స్థితిలో ఉంచాలని విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి అని వారన్నారు

# కలెక్టర్ ఆదేశాలతో వసతి గృహాల బాట పట్టిన ప్రత్యేక అధికారులు





జయశంకర్ భూపాలపల్లి జులై 23(వుదయం ప్రతినిధి) జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు బుధవారం ప్రత్యేక అధికారులు హాస్టళ్లను సందర్శించారు.విద్యార్థులకు భోజనం, ఉండేందుకు వసతి, హాస్టల్ శుభ్రత, తాగునీరు, విద్యుత్ సరఫరా, ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై అధికారులు పరిశీలన నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా అధికారులు హాస్టల్ వంటగదులు, భోజన క్రమం, ఆరోగ్య నిబంధనలు, హాజరు పట్టికలు, మరుగుదొడ్లు, మంచినీటి పరిస్థితిని పరీక్షించారు. అవసరమైన మార్పులు, మెరుగుదలలపై వివరాలతో కూడిన నివేదికను కలెక్టర్ కు సమర్పించనున్నారు ప్రతి వసతి గృహం విద్యార్థులకు సురక్షితంగా ఆరోగ్యంగా, శుభ్రంగా విద్యాభ్యాసానికి అనువుగా ఆహ్లాదకరంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు అధికారులు మూకుమ్మడిగా హాస్టళ్ల బాట పట్టారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం సహించొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు

# మల్దకల్ సింగల్ విండో సొసైటీ ని సందర్శించిన

**-జిల్లా కలెక్టర్ బియం.సంతోష్**



గద్వాల జూలై 23 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల సింగల్ విండో సొసైటీ ని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సందర్శించడం జరిగింది. యూరియా సప్లై గురించి రైతులకు ఎన్ని బస్తాలు ఇస్తున్నారు. ఎలా ఇస్తున్నారు ఈపాస్ ద్వారానే కచ్చితంగా ఎంట్రీ చేసి ఇవ్వాలని కలెక్టర్ చూచించడం జరిగింది. అలాగే ఎం.ఆర్.పి. రేట్లకే అమ్మాలని సూచించారు. డి ఏ ఓ. సక్రియనాయక్ ని, ఏడిఏ. సంగీత లక్ష్మిని రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా అందుబాటులో ఉంచాలని తెలిపారు. చైర్మన్ ఎస్. తిమ్మారెడ్డి తో, డి సి ఓ. జి. శ్రీనివాసులు తో సంఘం యెక్క వివరాలను అడగటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో రైతులకు యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువుల కొరత లేకుండా చూడాలని సూచించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఎమ్ ఏ ఓ. రాజశేఖర్, అసిస్టెంట్ రిజిస్టార్ మహేష్, ఏ ఈ ఓ.కిషోర్, రాహుల్, సంఘ సెక్రటరీ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రాజ్ ,న్యూస్ కథనానికి స్పందన..

**-తండ్రిని కోల్పోయి, అనాథలైన చిన్నారులను అక్కున చేర్చుకున్న తాళ్ళూరి గంగాధర్,**



మహబూబాబాద్ జిల్లా దోర్నకల్/జూలై 23 (వుదయం ప్రతినిధి) అసలే పేదరికం విధి ఆడిన వింత నాటకంలో ఓ పేద కుటుంబంలో పెను విషాదం చోటుచేసుకుంది..దోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో చెందిన గద్దం శరణ్, అనారోగ్యంతో మృతి చెందడంతో, చిన్నతనంలోనే తండ్రి ప్రేమకు దూరమైన ఇద్దరు చిన్నారులు హర్షిత్,అనూష, ఉండటానికి సరైన ఇల్లు లేక తినడానికి ఆహారం లేక చిన్నారుల దుస్థితిని రాజ్ న్యూస్, చానల్ లో చిన్నారుల కన్నీటి గాధ,ను ప్రచారం చేయడం పట్ల, దోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన, కాంగ్రెస్ నాయకులు, తాళ్ళూరి గంగాధర్, స్పందించారు, స్థానికంగా గంగాధర్ అందుబాటులో లేకపోవడంతో,రాజ్ న్యూస్ రిపోర్టర్ ప్రకాష్,ద్వారా చిన్నారులకు అర్థిక సహాయం అందచేశారు... చిన్నారుల పరిస్థితిని డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్ర నాయక్, వివరించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి చిన్నారులకు మరింత సహాయం అందే విధంగా కృషి చేస్తానని గంగాధర్ చిన్నారులకు భరోసా కల్పించారు.. చిన్నారులకు సహాయం అందించిన తాళ్ళూరి గంగాధర్, గారికి హర్షిత, అనూష, ధన్యావాదాలు తెలిపారు... ఇంకా మంచి మనసున్న దాతలు ముందుకు వచ్చి చిన్నారులకు సహాయం అందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా యార్లగడ్డ శ్రీరాములు వర్ధంతి




జులై 23 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): దివంగత సిపిఐ పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ యార్లగడ్డ శ్రీరాములు 32 వ వర్ధంతి దమ్మపేట సిపిఐ మండలపార్టీ కార్యాలయంలో బుధవారం సిపిఐ మండలకార్యదర్శి సుంకిపాక ధర్మా అధ్యక్షతన జరిగింది .తొలుత యార్లగడ్డ శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ధర్మా మాట్లాడుతూ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్మి ఎర్రజెండా చేతబూని సమసమాజం కోసం , కష్టజీవుల కోసం తన జీవితం మొత్తం పేద ప్రజల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటయోధుడు కామ్రేడ్ యార్లగడ్డ శ్రీరాములు అన్నారు .శ్రీరాములు బాటలోనే నడిచి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో వెలిచేటి ఉమాకాంత్ ,తంగెళ్లమూడి శివ కృష్ణ , బత్తుల సాయి ,యార్లగడ్డ మణికంఠ , జాన్ బీ , నక్కా నాగమణి , ఈశ్వరి , గాజుబోయిన కృష్ణవేణి ,మేరుగు వసంత కుమారి తదితరులు పాల్గొన్నారు .

# పలు ఆత్మీయ కుటుంబాలని పరామర్శించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల జూలై 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో ఇటీవల పిన్ని చేతిలో హత్యకు గురైన ఆకుల హితిక్ష కుటుంబాన్ని కోరుట్ల పట్టణంలో ఇటీవలే మృతి చెందిన కథలాపురం మహేష్ కుటుంబ సభ్యులను కోరుట్ల మండలం అయిలపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పొట్ట కార్తీక్ తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ పరామర్శలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు కోరుట్ల మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు బాధిత కుటుంబాల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మెరుగైన వైద్యం కోసమే పల్లె దవాఖానాల ఏర్పాటు

**-ఎమ్మెల్యే జీఎస్సార్**



జయశంకర్ భూపాలపల్లి జులై 23(వుదయం ప్రతినిధి) గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పల్లెలల్లో దవాఖానాలు ఏర్పాటు చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు బుధవారం నాడు భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో ఎన్ హెచ్ ఎం నిధులు రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలు పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ పనిచేసే డాక్టర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలను అందించి ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. యోజకవర్గంలోని పల్లెలల్లో మరిన్ని దవాఖానాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలను వినియోగించుకోవాలని కోరారు.

# విజ్ఞాన పీఠానికి రూ. 25 వేల వితరణ



గద్వాల జూలై 23 (వుదయం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు పట్టణంలో జిపిఆర్ నగర్ లో ఏర్పాటుచేసిన విజ్ఞాన పీఠం అరక్షిత శిశు మందిరానికి రూ 25 వేల విరాళాన్ని దాతలు రేణుకాదేవి,రాంభూపాల్ రెడ్డి అందజేశారు. గత సంవత్సరం కూడా 30 వేల రూపాయలను అందించినట్టు వారు తెలిపారు. వీరు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన వీరి కుమార్తె లావణ్య రెడ్డి యుఎస్ లో ఉంటుంది. ఆమె జన్మదిన సందర్భంగా బుధవారం శిశు మందిరానికి అందజేయడం జరిగిందనీ, బుధవారము విజ్ఞాన పీఠంలో అన్నదానం కూడా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. విజ్ఞాన పీఠంను నడపడానికి గాను దాతల నుండి విరాళాల సేకరించి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లావణ్య తండ్రి రాంభూపాల్ రెడ్డి, తల్లి రేణుకా దేవి, అన్న అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మృతి.



ఖానాపురం జూలై 23 (వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకీ కార్యకర్త ఎస్.కె జానీ మియా(58) మృతి చెందగా మృతదేహాన్ని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాహలక్ష్మి వెంకటనరసయ్య సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్, నాయకులు ఎస్.కె మౌలానా, సుధగాని మురళి, ఎస్.కె లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





జయశంకర్ భూపాలపల్లి జులై 23(వుదయం ప్రతినిధి) విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు బుధవారం రేగొండ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలో కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, క్లాస్ రూములను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. వంటకు ఉపయోగించే కూరగాయలు, పప్పులు, మాంసం నాణ్యత పాటించాలని అన్నారు. ఏదేనిన సమస్య ఏర్పడితే వెంటనేపై అధికారులకు సమాచారం అందించాలని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురుకుల పాఠశాలలో కూరగాయలు నిల్వ ఉంచడానికి ప్రత్యేక ర్యాక్ లు అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు అనంతరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగుల హాజరు నమోదు రిజిస్టర్, ఎలాంటి జబ్బులతో ఆసుపత్రికి వస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలందిస్తేనే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఆసుపత్రి ల్యాబ్, ఫార్మసీ, ఇన్ పేషెంట్ వార్డులను పరిశీలించి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు బారిన పడిన వారి వివరాలు వెంటనేపై అధికారులకు తెలుపాలని సూచించారు. గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సి న ముదస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వ్యాధులు. ప్రబలిన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రుల్లో అవసరమైన వ్యాక్సిన్లు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్ కుమార్, ఇంచార్జి డిఎంహెచ్ఓ డా శ్రీదేవి, ఆసుపత్రి వైద్యులు డా హిమబిందు, తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామక ఉద్యోగులైన కొడుకులకు కౌన్సిలింగ్.



జగిత్యాల జులై 23 (వుదయం ప్రతినిధి) కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కారుణ్య నియామకం పై మెడికల్ ఇన్ వాలిడేషన్ పై ప్రభుత్వ ఉద్యోగాలు చేసుకుంటున్న వారికి తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ బాగోగులు చేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు బుధవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని జగిత్యాల పట్టణం ధర్మపురి సారంగపూర్ భీమారం కోరుట్ల మెట్ పల్లి మండలాలకు చెందిన ఆ కొడుకులను ఆ వృద్ధ తల్లిదండ్రుల వారి కుటుంబ సభ్యుల అభ్యర్ధన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం కారుణ్య మెడికల్ ఇన్ వాలిడేషన్ రూల్స్ పై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు ఈ కౌన్సెలింగ్ లో జగిత్యాల పట్టణముకు చెంది వరంగల్ లో పని చేస్తున్న కారుణ్య నియామక ఉద్యోగులు జనమంచిల వెంకటేశ్వర్లు నిజామాబాద్ లో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన లక్కంటి ప్రకాష్ లకు నిజామాబాద్ జిల్లాలో ఉద్యోగం చేస్తున్న వల్లంకి సురేష్ మెట్ పల్లి మండల కేంద్రానికి చెంది కరీంనగర్ లో ఉద్యోగం చేస్తున్న గుప్పిడి నాగార్జున కోరుట్ల మండల కేంద్రానికి చెంది వరంగల్ లో ఉద్యోగం చేస్తున్న బత్తుల రమేష్ లు ఉన్నారు కన్న కొడుకులు తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురి చేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని మాయ మాటలతో బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కారుణ్య నియామక ఉద్యోగులు తమ తల్లిని కుటుంబ సభ్యులను నిరాదరిస్తే వారు చేసే ఉద్యోగం నుంచి నియామక ఉన్నతాధికారి వారిని ఉద్యోగం నుంచి సస్పెన్షన్ ఆ తర్వాత ఉద్యోగం నుండి తొలగించే అధికారం ఉందని హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు సమ్మతించి ఒప్పంద పత్రాలు రాసిచ్చారు ఈ కౌన్సిలింగ్ అనంతరం ఆ తల్లిదండ్రులకు కొడుకులకు సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ తరపున బోజన సౌకర్యం కల్పించారు జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తో పాటు ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం పి హన్మంత రెడ్డి వెల్ముల ప్రకాష్ రావు పి ఆశోక్ రావు విఠల్ ఎండి యాకూబ్ కరుణ విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు.

**-ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని సందర్శించిన మహిళా సంఘాల సభ్యులు**



కోరుట్ల జూలై 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు కోరుట్ల మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయో మైనింగ్ విధానం గురించి తెలియజేశారు ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి పొడి హానికర చెత్తగా వేరు చేసి ఇవ్వకుంటే జరిగే అనర్థాలను వివరించారు డిఆర్సిసి (డ్రై రీసోర్స్ కలెక్షన్స్ సెంటర్) నీ సందర్శించారు ఈసందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలియజేస్తూ తడి చెత్త నుండి ఎరువుల తయారీ గురించి పొడి చెత్తను డిఆర్సిసి లో ఏ విధంగా వేరు చేస్తారు పొడి చెత్తను రీసైక్లింగ్ కు ఏ విధంగా పంపిస్తారు అనే విషయం పైన మున్సిపల్ కమిషనర్ రవీందర్ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ టౌన్ ప్లానింగ్ అధికారి ప్రవీణ్ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ అకౌంటెంట్ ఆఫీసర్ శివ ఇన్చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ టీఎంసి శ్రీరామ్ సిఓ లు సంధ్య గంగరాణి మెప్మా సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మహాలక్ష్మి పథకం దోహద పడుతుంది

**-జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్**

**-ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి**



నారాయణపేట టౌన్ జూలై 23(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మహాలక్ష్మి పథకం ఎంతో దోహద పడుతోందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ( మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం) పథకంలో భాగంగా ఈ ఏడాదిన్నర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం ద్వారా 6680 కోట్ల టికెట్ చార్జీలను ఆదా చేసుకోవడం జరిగిందన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో నిర్వహించిన మహాలక్ష్మి పథకం సంబరాల కార్యక్రమానికి కలెక్టర్, ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు జరుగుతున్న మహాలక్ష్మి పథకాన్ని ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని చెప్పారు. మన నారాయణపేట ఆర్టీసీ డిపో నుంచి ఇప్పటి వరకు 1.43 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించడం ద్వారా 70.87 కోట్లు ఆదా చేసుకున్నారని ఆమె తెలిపారు. డిపో మాడ్రనైజేషన్, కొత్త బస్సులు కొనుగోలు కోసం అధికారులు దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ ఇది పండగ రోజు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం ప్రారంభించిన తొలి పథకం మహాలక్ష్మి పథకం అని తెలిపారు. దానితో పాటు ఆరోగ్య శ్రీ కూడా అమలు చేసిందన్నారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించిన చార్జీలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని ఆమె స్పష్టం చేశారు. మన డిపో నుంచి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించిన 1.43 కోట్ల మహిళల బస్సు ఛార్జీలను నారాయణపేట డిపోకు 70.87 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రూ. 70 కోట్ల ఆదాయం మన ఆర్టీసీ డిపో కు వచ్చిందని చెప్పారు. ఇదే కాకుండా జిల్లాలోని నర్వ, ఉట్కూర్, దామరగిద్ద మండలాలకు చెందిన మహిళా సంఘాలకు ప్రభుత్వం బస్సులను సబ్సిడీ పై కొనుగోలు చేసి ఇచ్చి వాటిని ఆర్టీసీ కి ఇవ్వడం ద్వారా ఆయా మహిళా సంఘాల సభ్యులకు నెలకు 69 వేల ఆదాయం వస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళల కోసం ఎంతో చేస్తున్న ప్రభుత్వానికి మహిళలు అండగా నిలవాలని ఆమె కోరారు. మహిళలు మాత్రం ఇంట్లో చెప్పకుండా బస్సులు ఎక్కి ప్రయాణించవద్దని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఆర్టీసీ అధికారులు బస్సుల్లో ఎక్కువసార్లు ప్రయాణించిన కొంతమంది మహిళలను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అలాగే మహాలక్ష్మి పథకం పై ఇటీవలే పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. చివరగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దోపిడీ దొంగల ముఠా అరెస్ట్...

**-పోలీసుల అదుపులో 8 మంది..**

**-తులం పావు బంగారం రెండు కార్లు 2 మోటార్ సైకిల్ 8 స్మార్ట్ ఫోన్ లు స్వాధీనం.**

**-మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**




జగిత్యాల జూలై 23 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన ఇందూరి శంకరయ్య (47) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన తరాల శ్రీకాంత్ అలియాస్ బండి శ్రీకాంత్ (36) చెట్ల మల్లేష్ (24) జగిత్యాల పట్టణ హనుమాన్ వాడ బీరయ్య గుడి కమాన్ వద్ద నివాసం ఉంటున్న పాలకుర్తి రాజు అలియాస్ డిబ్బిరి రాజు (33) పెగడపల్లి మండలం శుద్ధపల్లి గ్రామానికి చెందిన బడుసు మురళి (45) జగిత్యాల పట్టణ విద్యానగర్ కు చెందిన ఉల్లెంగుల సతీష్ (45) సారంగాపూర్ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన ఎలేటి మోహన్ రెడ్డి (21) సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన అన్నారపు రఘు (20) సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన బండి మధు (25) అను నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు వారి వద్ద నుండి తులం పావు బంగారం (విలువ 50 వేల రూపాయలు) నిందితుడి ఇందూరి శంకరయ్య ఫోన్ పే ద్వారా లక్ష రూపాయలు ఫోన్ పే కొట్టించుకున్నట్లు నిందితుల వద్ద నుండి రెండు మోటార్ సైకిల్ రెండు కార్లు 8 స్మార్ట్ ఫోన్ లను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు వివరాల్లోకి వెళితే తేదీ 22 7 2025 మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కల్లెడ నుండి జగిత్యాలకు సొంత పనిమీద వస్తున్న ఇందూరి శంకరయ్య ను తరాల శ్రీకాంత్ అలియాస్ బండి శ్రీకాంత్ ఫోన్ చేసి ఎక్కడున్నావని తెలుసుకొని హనుమాన్ వాడ వీరయ్య గుడి వద్దకు రాగానే బండి శ్రీకాంత్ పాలకుర్తి రాజు చెట్ల మల్లేశం అను ముగ్గురు వ్యక్తులు ఇందూరి శంకరయ్యను పాలకుర్తి రాజు ఇంటిలోకి తీసుకెళ్లి కొట్టి బెదిరించి అతని వద్ద నుండి తులం పావు బంగారం దోపిడీ చేసి బండి శ్రీకాంత్ ఒక లక్ష రూపాయలు ఫోన్ పే ద్వారా ఫోన్ పే చేయించుకుంటాడు తర్వాత మూడు గంటల నుండి మూడు గంటల 30 నిమిషాల సమయం మధ్యలో బండి శ్రీకాంత్ చెట్ల మల్లేశం మరో ఇద్దరు వ్యక్తులు ఉల్లెంగుల సతీష్ బడుసు మురళీలు కలిసి టీఎస్ జీరో టు ఇక్యూ 3666 గల తెల్ల రంగు కారులో బలవంతంగా సారంగాపూర్ అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి కొట్టి మరల కత్తితో బెదిరించి ఇంకా డబ్బులు కావాలని ఇవ్వకుంటే చంపుతామని బెదిరిస్తారు తర్వాత బండి శ్రీకాంత్ ఏలేటి మోహన్ రెడ్డి అనే వ్యక్తిని పిలిచి విషయం చెప్పి వచ్చిన డబ్బులు అందరం పంచుకుందామని తెలుపగా ఏలేటి మోహన్ రెడ్డి అను వ్యక్తి అన్నారపురుగు బండి మధు అను వారిని పిలిపించి విషయం చెప్పగా వారు కూడా అందరు సరే అని ఒప్పుకొని తర్వాత ఒక టూ వీలర్ బండి టిఎస్ 18 హెచ్1246 పై కల్లెడకు వెళ్లే ఇద్దరు వ్యక్తులు వచ్చి తీసుకెళ్లి ఇంకా డబ్బులు బంగారం కావాలని బెదిరించారు అప్పుడు ఫిర్యాదుదారుడు ఇందూరి శంకరయ్య వాళ్ల అమ్మ మీద గల పుస్తెలతాడు తీసుకొని వాళ్లకు పుస్తెలతాడును వారు తీసుకోక అది అమ్మే డబ్బులు తేవాలని బెదిరించి జగిత్యాల కు వారి యొక్క బైక్ పై కూర్చోబెట్టుకొని వచ్చారు దానిని అమ్మి టవర్ దగ్గర గల బాలాజీ జ్యువెలరీలో ఆమె డబ్బులు తీసుకుంటుండగా ఇందూరి శంకరయ్య బావ తుమ్మనపల్లి రమేష్ వచ్చి ఆపినారు వెంటనే ఇట్టి విషయం తెలుసుకొని తుమ్మనపల్లి రమేష్ అనే వ్యక్తి ఇందూరి శంకరయ్యను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్తుండగా మళ్లీ అభివృద్ధి కొరకు పాల్పడ్డారు అని ఇచ్చిన పట్రా ఇన్స్పెక్టర్ పి కరుణాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి తేదీ 23 7 2025 బుధవారం రోజున 8 మంది నిందితులను జగిత్యాల పట్టణంలో టీఎస్ 21 ఎఫ్0252 నెంబర్ గల కారులో కూర్చొని దోపిడీ చేసిన డబ్బులు పంచుకుందామని మాట్లాడుతుండగా నిందితులను పట్టుకుని పోలీస్ స్టేషన్కు రిమాండ్కు తరలించడమైనది ఈ దోపిడీ దొంగల ముఠాను పట్టుకోవడంలో కృషిచేసిన డి.ఎస్.పి రఘు చందర్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ సబ్ ఇన్స్పెక్టర్లు సుధాకర్ కుమారస్వామి సుప్రియ పోలీస్ సిబ్బందిని జిల్లా సుపరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అభినందించి నాకదు బహుమతిని అందజేశారు

# ఆయిల్ పామ్ తోట, సుస్థిర లాభాల బాట



అలంపూర్ జూలై 23 (వుదయం ప్రతినిధి): అయిజ మండల రైతు వేదికలో బుధవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో టీ.జి. ఆయిల్ ఫెడ్ సహకారంతో అయిజ, గట్టు మండలాలకు చెందిన వ్యవసాయ శాఖలోని క్షేత్ర స్థాయి అధికారులైన, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖల క్షేత్ర స్థాయి అధికారులైన అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆయిల్ పామ్ పంటపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం.ఏ. అక్బర్, టీ.జీ.ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జ్ శివ నాగిరెడ్డి, అయిజ మండల వ్యవసాయ శాఖాధికారి జనార్ధన్, గద్వాల డివిజనల్ ఉద్యాన అధికారి రాజశేఖర్, స్థానిక ఉద్యానాధికారి మల్లేష్ ఆయిల్ ఫెడ్ అధికారులు యుగేంధర్ (అయిజ), అశోక వర్ధన్ రెడ్డి (గట్టు), రైతులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి యం.ఎ.అక్బర్ మాట్లాడుతూ, 2025- 26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు 3500 ఎకరాల ఆయిల్ పామ్ లక్ష్యంగా కేటాయించడం జరిగిందన్నారు. ఆయిల్ పామ్ పంట అనేది ఒకసారి వేసుకుంటే 30 సంవత్సరాల వరకు రైతులకు స్థిరమైన ఆదాయం వస్తుంది. చీడపీడల బెడద తక్కువ, అకాల వర్షాలకు వడగండ్లకు ఈ పంటకు ఎలాంటి నష్టం జరగదు. అంతర పంటలతో అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. అదేవిధంగా ఆయిల్ పామ్ చట్టం 1993 ప్రకారం ప్రతి నెల నిర్దేశించిన ధరకు కంపెనీ కొనుగోలు చేయడం జరుగుతుంది. నాణ్యమైన మొక్కలను ప్రభుత్వపరంగా రైతులకు కేవలం 20/- రూపాయలకే అందజేయడం జరుగుతుంది. డ్రిప్పు సదుపాయం ఎస్సీ, ఎస్టీ రైతులకు 100%, సన్న చిన్న కారు రైతులకు 90%, పెద్ద రైతులకు 80% సబ్సిడీపై అందజేయడం జరుగుతుంది. అదే విధంగా పంట నిర్వహణకు ?2100, అంతర పంటలకు ?2100 ఇలా ఒక ఎకరానికి ?4,200 ప్రతి సంవత్సరం రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. ఇలా నాలుగు సంవత్సరాలకు గాను ?16,800 రైతులు సబ్సిడీ ద్వారా పొందవచ్చు. రైతులకు ఎలాంటి మార్కెటింగ్ ఇబ్బంది కూడా ఉండదు. కావున రైతులు పెద్ద సంఖ్యలో ఈ ఆయిల్ ఫామ్ సాగు వైపు మొగ్గు చూపే విధంగా క్షేత్ర స్థాయి అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**-తాహసిల్దార్ కు వినతి పత్రం.**

**-డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య.**



ఖానాపురం జూలై 23 (వుదయం ప్రతినిధి): ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో కలిసి తాహసిల్దార్ నంగునూరి రమేష్ కు 27 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాని డిమాండ్ చేస్తూ విద్యారంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి యుఎస్పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలను ఉపాధ్యాయులు దశల వారిగా పోరాట కార్యక్రమలను నిర్వహించాలని తెలుపుతూ, ఆగస్టు 1న జిల్లా కేంద్రాలలో, 23న రాష్ట్రంలో నిర్వహించే ఆందోళన కార్యక్రమాలకు ఉపాధ్యాయులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూఎస్పిసి బాధ్యులు రామ్మోహన్ రావు, మల్లయ్య, శ్రీనివాస్, నరేశ్, సంతోష్ , శ్రీనివాస్ ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్,అంగన్వాడి కేంద్రాల్లో మెను అమలుపర్చాలి.

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**



సూర్యాపేట జూలై 23 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ హాస్పిటల్ లో సాధారణ ప్రసవాలు పెంచేలా వైద్య అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణం లోని అంబేద్కర్ నగర్ అర్బన్ పి హెచ్ సి, ట్రైబల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహం, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏ ఎన్ సి రిజిస్టర్, ఎనిమియా కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి ల వివరాలు వారికి అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు. తదుపరి కలెక్టర్ ట్రైబల్ బాలుర వసతి గృహంలో ఉన్న బియ్యం, వాటర్ టాప్ లు పరిశీలించి విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అలాగే విద్యార్థులు లైబ్రరీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలోకి వెళ్ళి హాజరు వివరాలు పరిశీలించారు. పిల్లలు రోజు అంగన్వాడీ కి వచ్చేలా చూడాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో మెను అమలు పర్చాలని సూచించారు. తదుపరి గవర్నమెంట్ పబ్లిక్ స్కూల్ సందర్శించి 1,2 వ తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులచే ముచ్చటించారు. అలాగే 5 వ తరగతి గదిలో జరుగుతున్న ఇంగ్లీష్ సబ్జెక్ట్ పై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి చదివించారు. విద్యార్థులు మంచిగా చదవటంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసిప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ భాష లపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ స్కూల్ హెడ్ మాస్టారు కరుణ రాణి, నవ్య, వార్డెన్ కోటేష్, అంగన్వాడీ టీచర్ పద్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ ని కలిసిన ఆర్టిసి అద్దె బస్సుల సంఘం నేతలు.




జగిత్యాల జులై 23 (వుదయం ప్రతినిధి) జగిత్యాల డిపో పరిధిలోని ఆర్టిసి కి అద్దె బస్సులను నడుపుతున్న యాజమాన్యాల ఆధ్వర్యంలో ఇటీవలే నూతన అధ్యక్ష కార్యవర్గం ఎర్పడింది నూతనంగా ఎన్నికైన కార్యవర్గం బుధవారం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు అలాగే మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ని తన నివాసం లో కలిశారు జగిత్యాల ఆర్టిసి డిఎమ్ కల్పన ను డిపోలో లో మర్యాదపూర్వకంగా కలిసి పుషగుచ్చం అందజేశారు అద్దె బస్సుల యజమానుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా అందరు ప్రకటించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల డిపో అధ్యక్షులు మంత్రి వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శి చుక్క వేణుగోపాల్ ఉపాధ్యక్షులు శీలం సంతోష్ కుమార్ సంయుక్త కార్యదర్శి కాసం శ్రీనివాస్ రెడ్డి కోశాధికారి వాల్గొండ సురేష్ జిల్లా అధ్యక్షులు మాదాడి సుధాకర్ రావు డిపో కార్యవర్గ సభ్యులు ముకుందు కొమురయ్య రాచకొండ కుమారస్వామి వేముల మహేష్ కొలగాని మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ.

-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్




కోరుట్ల జూలై 23 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి సేవలు ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి ఫీవర్ రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు రోజుకు ఎన్ని ఓపి లను చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు రోగులకు డైట్ ఫుడ్ అందించాలని పాలు ఇడ్లీ బ్రెడ్ ఫ్రూట్స్ పోషక ఆహార పదార్థాలు అందించాలని వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు డెంగ్యూ మలేరియా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య కేంద్రంలో ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టు పక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముండ్ల చెట్లు తొలగించి వెంటనే పండ్ల చెట్టును జామ నీమ్మ దానిమ్మ సంబంధిత అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు మెట్ పల్లి ఆర్డిఓ శ్రీనివాస్ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్ ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ ప్రసాద్ ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆకస్మిక తనిఖీ.

-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్.




కోరుట్ల జూలై 23 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇబ్రహీంపట్నం మండలం ఎరువుల సరఫరా పై జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు ఇబ్రహీంపట్నం పాక్స్ నిర్వహిస్తున్న ఎరువుల విక్రయాలుకు సంబందించిన రికార్డులను పరిశీలించారు యూరియా ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు యూరియా ఇచ్చుచున్నారో పరిశీలించి వారి భూమి వివరములు తనిఖీ చేశారు తదుపరి కలెక్టర్ ప్రస్తుతం పంట వేసిన రైతులకి పంట కు అవసరమైన యూరియా మాత్రమే సరఫరా చేయవలెనని అధికారులను ఆదేశించారు ఎవరికైనా ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు పంపిణి చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బంది పై వ్యవసాయ శాఖ సిబ్బంది పై కఠిన చర్యలు తప్పని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్ ఇబ్రహీంపట్నం మండల్ తహసీల్దార్ వరప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# కోరుట్ల సర్కిల్ లెవెల్ వాలీబాల్ టోర్నీ.

-విజేతలకు బహుమతులను అందజేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు



కోరుట్ల జూలై 23 (వుదయం ప్రతినిధి) జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్పల్లి డివిజన్ పోలీస్ అధికారి ఏ రాములు పర్యవేక్షణలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబు ఆధ్వర్యంలో కోరుట సర్కిల్ పరిధిలో ఆంటీ డ్రగ్స్ అవేర్నెస్ లో భాగంగా సర్కిల్ లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు ఇట్టి టోర్నమెంట్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్లు ఎం చిరంజీవి జి నవీన్ కుమార్ ఎం శ్రీధర్ రెడ్డి లతోపాటు ఆయా మండలాల వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు విజేతలుగా గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ ద్వితీయ తృతీయ తృతీయ బహుమతులను అందజేసి గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తూ అలాంటి వారికి దూరంగా ఉండాలని నేడు పాల్గొన్న క్రీడాకారులందరూ సమాజంలో గంజాయిని నివారించడంలో రోల్ మోడల్ గా ఉంటూ కోరుట్ల సర్కిల్ పరిధిలో డ్రగ్ ఫ్రీ రైతు సమాజం ఏర్పాటు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమానికి సహకరించిన సీనియర్ పిటి గంగాధర్ లక్ష్మీనారాయణ ఇతర పీఈటీలు సీనియర్ క్రీడాకారులను సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు శాలువాతో సత్కరించారు

# రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ మరింత సమర్థవంతంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జులై 23(వుదయం ప్రతినిధి) రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ మరింత సమర్థవంతంగా నిర్వహించాలని విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు కల్పన పరిశీలనకు ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల మరియు హాస్టల్ లో వసతులు పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు ప్రత్యేక అధికారులు వారికి కేటాయించబడిన రెసిడెన్షియల్ పాఠశాలలను పరిశీలించి వసతులు సౌకర్యాలు కల్పనపై సమగ్ర సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. నివేదిక ఆధారంగా త్వరలో ప్రిన్సిపాల్స్ మరియు ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అందువల్ల ప్రత్యేక అధికారులు తప్పని సరి వారికి కేటాయించిన రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి, వారి ఫీడ్‌బ్యాక్‌ను అందచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# మహిళలు మహారాణులు



కల్వకుర్తి జూలై 23 (వు దయం ప్రతినిధి) మహిళలను మహారాణులుగా మార్చే కార్యక్రమాన్ని ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు దూసుకెళ్తున్నాడని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు బుధవారం పట్టణంలోని బస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన సంబరాల్లో పాల్గొని మాట్లాడారు రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు ప్రభుత్వం బస్సులు ఇచ్చిందని బస్సుల్లో ఇప్పటివరకు 200 కోట్ల మహిళలు ఉచిత ప్రయాణం చేశారని అందుకోసం ప్రభుత్వం సుమారు 7000 కోట్లు అందించిందని పేర్కొన్నారు రాబోయే రోజుల్లో మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, పెట్రోల్ బంకులు ఇచ్చేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని అన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాల అందించి మహిళలను మహారాణులుగా చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి,, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రమాకాంత్, వెంకటయ్య గౌడ్ తో పాటు ఆర్టీసీ అధికారులు మహిళలు పాల్గొన్నారు

# మోటకొండూరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా గుర్రాల నాగరాజు



యాదాద్రి భువనగిరి జూలై 23 (వుదయం ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం లోని ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఇటీవల నిర్వహించారు . ఈ ఎన్నికల్లో మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గుర్రాల నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు తోటి జర్నలిస్ట్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యలు వెలికి తీసి అధికారుల ప్రజా ప్రతినిదుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం



జన్నారం, జూలై 23(వుదయం విలేకరి) ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో వివిధ కోర్సుల్లో చేరుటకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ బండి రాములు ఒక ప్రకటనలో తెలిపారు. జన్నారం మండలం కేంద్రంలో గల ప్రభుత్వ ఐటిఐ కళాశాల,ఏటీసీ సెంటర్ లో గల ప్రెస్ మేకింగ్, వెల్డర్, సిఓపిఏ ( కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్) కోర్సులలో చేరుటకు ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈనెల 31వ తేదీలోగా ప్రభుత్వ ఐటిఐ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు కళాశాల పని వేళలో తమను సంప్రదించాలని ప్రిన్సిపల్ కోరారు.

# మోటకొండూరు ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరిగా సుదగాని నవీన్ గౌడ



యాదాద్రి భువనగిరి, జూలై 23 (వుదయం ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోటకొండూరు మండలంలో ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఇటీవల నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరిగా మండలంలోని చందేపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ సుదగాని నవీన్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తన మీద నమ్మకంతో ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరిగా ఎన్నుకున్నందుకు తోటి జర్నలిస్ట్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యలు వెలికి తీసి అధికారుల ప్రజా ప్రతినిదుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్న ఎఫ్ సీ ఏ నేతలు.



మెట్ పల్లి జూలై 23 (వుదయం విలేఖరి) ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఆషాడ మాసం చివరి రోజున మెట్ పల్లి పట్టణంలోని మహాలక్ష్మి అమ్మవారికి ఐదు చేతుల పోచమ్మ తల్లికి ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు ఈ మేరకు యూత్ సభ్యులు అమ్మవార్లకు యాటలు కోసి నైవేద్యం సమర్పించారు సంవత్సరమంతా సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రజలకు ఏ వ్యాధి బాధలు లేకుండా కాపాడాలని అమ్మవార్లకు మొక్కులు చెల్లించినట్లు యూత్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బిట్లుగు కార్తీక్ గౌరవాధ్యక్షులు ఆగ సురేష్ ప్రధాన కార్యదర్శి సోగాల అంజి ఉపాధ్యక్షులు వాల్గోట్ నరేష్ చిట్యాల అరుణ్ కోశాధికారి కమటం భరత్ గౌరవ సలహాదారు సిర గంగాధర్ సహాయ కార్యదర్శి అల్లకట్టు సత్యనారాయణ బిజెపి కిసాన్ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం మల్లేష్ ఆర్ఎన్ ఇన్స్టిట్యూట్ అధినేత రాంపల్లి నాగేశ్వర్ ముద్దుల చంద్రశేఖర్ సభ్యులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా కృషి చేయాలి.

-భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి.

-రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలి.

-భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి



కోరుట్ల జూలై 23 (వుదయం ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించారు కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి అధ్యక్షతన జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి విచ్చేశారు ముఖ్య అతిథిగా విచ్చేసిన రెడ్డబోయిన గోపిని కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్ ఆర్ జి ఎస్ కింద గ్రామాల్లో పని అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ప్రధాని మోడీ తెలంగాణ అభివృద్ధికి 12 లక్షల కోట్ల రూపాయులు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో గ్రామపంచాయతీల్లో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు టిఆర్ఎస్ కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పనులకు చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచులు అప్పలతో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు బిజెపికి బూతు స్థాయి నుంచి కార్యకర్తలే బలమన్నారు వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను కచ్చితంగా గెలిపించుకుంటామన్నారు ప్రధాని మోడీ అందించే పథకాలను గురించి గ్రామాల్లో ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు జిల్లా నాయకత్వం మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎప్పుడు పిలిచినా సరే ప్రచారానికి వస్తామన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రతి వార్డు సభ్యులు కష్టపడి పనిచేసి జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం కైవసం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు అనంతరం మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ మండలంలోని 18 సర్పంచులు 13 ఎంపీటీసీలు జడ్పిటిసి ల గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల కృషి చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలని ఎండగట్టాలని రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు తీవ్రంగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నా రెడ్ల రవి జిల్లా కౌన్సిల్ మెంబర్ కథలాపూర్ మహేష్ మాజీ మండల బిజెపి అధ్యక్షులు కంటే సత్యనారాయణ బిజెపి సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు గాంధారి శ్రీనివాస్ బద్రి సత్యం శ్రీనివాస్ ఆనందరెడ్డి అంజయ్య గట్ల అంజయ్య వేముల నారాయణ జిల్లా నారాయణ దయ లక్ష్మీనర్సయ్య ప్రతాప్ భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు ఆర్య శివ జలంధర్ అశోక్ సునీల్ లింగం ప్రవీణ్ శ్రీకర్ ప్రణీత్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణ ప్రాసన వల్ల అనేక ప్రయోజనాలు.

-సర్వరోగ నివారిణి స్వర్ణపాసన.

-స్వర్ణప్రాసన చిన్న పిల్లలకు అమృతంగా పని చేస్తుంది.

-స్వర్ణపాసనను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లలు సద్వినియోగం చేసుకోండి.

-డాక్టర్ గంప లక్ష్మీ డాక్టర్ నరేష్




కోరుట్ల జూలై 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల కోరుట్ల దేవా ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సెంటర్ లో స్వర్ణపాసన శిబిరాన్ని ప్రతినెల నిర్వహిస్తుంటారు ఈ స్వర్ణ ప్రాసన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లలకు వినియోగిస్తున్నారు స్వర్ణప్రాసన ప్రయోజనాలు మేధస్సు జ్ఞాపకశక్తి గ్రహించే శక్తి మెరుగుపరుస్తుందని శారీరక బలం సత్వను పెంచుతుందని రోగనిరోధక శక్తిని పెరుగుదలను పెంచుతుందని శారీర కణజాలాలను పునరుజ్జీవింప చేస్తుందని తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ నుండి రక్షణ కల్పిస్తుందని వెచ్చదనం జీర్ణక్రియ ఆకలిని ప్రోత్సహిస్తుందని ఇట్టి స్వర్ణ ప్రాసన శిబిరాన్ని తేదీ 25 7 2025 శుక్రవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాసన వినియోగించుకోవడం వలన తరచూ వచ్చే జలుబు దగ్గుబారిన పడటం జీర్ణక్రియ అస్వస్థలు ఇమ్యూనిటీ తగ్గడం ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోకపోవడం జ్ఞాపకశక్తి మందగించడం మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణ ప్రాసన అమృతంగా పని చేస్తుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాసన చుక్కలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలియజేశారు కావున ఇట్టి సదవకాశాన్ని కోరుట్ల పట్టణ పరిసర ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గంప లక్ష్మీ డాక్టర్ నరేష్ లు కోరారు

# ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ.

-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



కోరుట్ల జూలై 23 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు తెలంగాణ ప్రభుత్వం గత నెలలో నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును శూన్యంగా పరిశీలించి ఆగస్టు 14వ తేదీ వరకు పూర్తి చేయాలని మీసేవా సర్టిఫికెట్లను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ ఇబ్రహీంపట్నం మండల తాహసిల్దార్ వరప్రసాద్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం : జిల్లా కలెక్టర్

**–టిబి ముక్త్ భాగంగా 30 మందికి టిబి (క్షయ) వ్యాధిగ్రస్తులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు అందజేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,**
**– రెడ్ క్రాస్ చైర్మన్ విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు**



హనుమకొండ, జూలై 23(వుదయం జిల్లా ప్రతినిధి) : రాష్ట్ర గవర్నర్ ఆదేశాలమేరకు హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ బుధవారం రోజున సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు స్నేహ శబరీష్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కు రెడ్ క్రాస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. రెడ్ క్రాస్ సొసైటీ లోని జనరిక్ మందుల షాప్, టైలరింగ్ శిక్షణ కేంద్రం, డే కేర్ సెంటర్ మంజూరి కొరకు సందర్శించి, తలసీమియా సెంటర్ ను సందర్శించి పిల్లలతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. తలసీమియా బాధితులకు పండ్లు పంపిణి చేశారు. తలసీమియా వ్యాధిగ్రస్తులకు రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలకు పాలకవర్గాన్ని అభినందించారు. అనంతరం రెడ్ క్రాస్ లో రెడ్ క్రాస్ ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్క నాటారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 30 మంది టిబి (క్షయ) వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు (పౌష్టకాహారం కోడిగుడ్లు సరుకులు), కిట్లు కలెక్టర్, పాలకవర్గం చేతులమీదుగా ఉచితముగా పంపిణి చేసినారు. ఈ నెల నుండి ఆరు నెలల వరకు ప్రతి నెల 30 మందికి న్యూట్రిషన్ కిట్లు అందచేస్తామని పాలకవర్గం తెలిపారు. అనంతరం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్, యూత్ రెడ్ క్రాస్ కార్యక్రమాల గురించి అధికారులతో మీటింగ్ ఆరెంజ్ చేస్తానని అన్నారు. జీవితకాల సభ్యుల గురించి తెలుసుకుని సూచనలు చేసినారు. బ్లడ్ బ్యాంక్ సెంటర్ లో భాగంగా రక్తదాన శిబిరాల గురించి, రెడ్ క్రాస్ నిధుల సమీకరణ గురించి ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు తలసీమియా బాధితులకు చేస్తున్న సేవలకు రెడ్ క్రాస్ పాలకవర్గాన్ని అభినందించారు. రెడ్ క్రాస్ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. సన్మానం : రెడ్ క్రాస్ పాలకవర్గం కలెక్టర్ ను శాలువా, షీల్డ్ తో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు డా. పి. విజయచందర్ రెడ్డి (చైర్మన్), పెద్ది వెంకట నారాయణ గౌడ్ (వైస్ చైర్మన్), బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ. వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు), జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణు గోపాల్, డా. ఎం. శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డా. కె. సుధాకర్ రెడ్డి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణ రెడ్డి, హనుమకొండ DM &HO : ఎ. అప్పయ్య, జిల్లా టిబి (క్షయ) నివారణాధికారి : కె. హిమబిందు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**–హసన్ పర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**



హనుమకొండ, జూలై 23(వుదయం జిల్లా ప్రతినిధి) : వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని ఉన్నతశ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి విభాగాన్ని పరిశీలించి అక్కడ ఉన్న పేషెంట్స్ తో కలెక్టర్ మాట్లాడి ఆరోగ్య కేంద్రం ద్వారా అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీని సందర్శించి మందుల నిల్వలను అడిగి తెలుసుకున్నారు. ఈ–ఔషధి పోర్టల్ లో ఫార్మసికి కావాల్సిన మందులను ఎలా ఇండెంట్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప కేంద్రాలకు మందులను ఏ విధంగా అందిస్తున్నారనే వివరాలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్సిడి కార్యక్రమంలో బీపీ,షుగర్ లాంటివి ఏ విధంగా స్క్రీనింగ్ చేస్తున్నారని, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు మందులను ఏ విధంగా అందుతున్నాయి అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తొలగింపు ప్రతిపాదనలో ఉన్న ఆరోగ్య కేంద్రంలోని పేషంట్ వార్డ్, థియేటర్లను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ను పరిశీలించి నమూనాలను ఏ విధంగా సేకరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రమైన వాతావరణము ఉండాలని, నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు. అవసరమైన మందులు అన్ని ఫార్మసీలో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, యుపిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ భార్గవ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మధిర పట్టణ అభివృద్ధిని చూడలేకపోతున్న కళ్ళున్న కబోధులు బిఆర్ఎస్

**–నాయకులు:సూరం శెట్టి కిషోర్, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

మధిర జూలై 23 (వుదయం ప్రతినిధి) పచ్చకామెర్లు అయిన వాళ్ళకి లోకమంతా పచ్చగా కనబడినట్లు గత పది సంవత్సరాల్లో కాలేశ్వరం తో పాటు అనేక రకాల ప్రాజెక్టుల్లో 50 శాతం కంటే పైనే కమిషన్లు పొంది ఈరోజు అధికారం మార్పిడి జరగగానే అవి రావటం లేదనేటువంటి బాధతో అధికార పార్టీ నాయకుల మీద బురద జల్లే ఉద్దేశంతో దిగజారుడు మాటలు మాట్లాడుతున్న బిజెపి బీటీం నాయకుల్లారా నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడండి. 2014 కంటే మధిర అభివృద్ధి ఏమిటో 2014 తర్వాత మధిర అభివృద్ధి ఏంటో మధిరలోనే బహిరంగంగా తేల్చుకుందాం రండి. మీ పార్టీ రాష్ట్రంలో ఉనికే కోల్పోతున్న తరుణంలో మీ ఉనికి కోసం విమర్శలు చేసినట్టుగాప్రజలందరూ భావిస్తున్నారు. అసలు కమిషన్ల పార్టీయే మీది కమిషన్లకు నాయకుడే మీ కేసీఆర్ కాలేశ్వరం కట్టి అందులో దాదాపు 50 శాతం కమిషన్ తీసుకోవడం వల్ల కట్టిన రెండో సంవత్సరమే కూలిపోయింది ఇది ప్రజలందరూ చూసాస్తానే ఉన్నారు దీని కప్పిపుచ్చుకోవడానికి ప్రస్తుత అధికార పార్టీ మీద మీరు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. కాలేశ్వరం ప్రాజెక్ట్ బిఆర్ఎస్ నాయకులకు ఏటీఎంగా మారిందని ప్రజలందరికి తెలిసిన సత్యమే. భట్టి విక్రమార్క ప్రతిపక్ష నాయకులుగా ఉండి నిధులు విడుదల ఇచ్చామని డబ్బాలు పలుకుతున్నారు కేంద్రం నుండి వచ్చిన ఎన్ఆర్ఈజీఎస్ నిధులు తప్ప , ఎమ్మెల్యే గ్రాండ్స్ గా స్టేట్ గవర్నమెంట్ నిధులు ఎన్ని ఇచ్చారు ఎక్కడ ఇచ్చారు మధిర నియోజకవర్గం లో అవి ఎక్కడ ఖర్చు పెట్టారు చర్చిద్దాం రండి. మదిరలో 80 శాతం సిసి రోడ్లు మేం నిర్మించాము చెప్తున్నారు కానీ 2014 కల్లా మదిర పట్టణంలో 50 శాతం సిసి రోడ్లను నిర్మించిశీది కాంగ్రెస్ పార్టీ గడిచిన పదేళ్లలో మీరు చేసింది కేవలం 10 నుంచి 15 శాతం సిసి రోడ్ల నిర్మాణం మాత్రమే ఇంకా మధిరలో 40 శాతం సిసి రోడ్లను నిర్మించాల్సి ఉందన్న విషయం మీకు తెలుసా. మధిరలో అత్యధిక



సాంకేతిక విజ్ఞానంతో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ సిస్టం గురించి విమర్శిస్తున్న మీరు మరో ఆరు నెలలు తర్వాత తెలుస్తుంది మధిర అండర్ గ్రౌండ్ వ్యవస్థ యొక్క పనితీరు అది తెలియక చెట్టు మీద కాకులు వలె కావు కావు మని అరుస్తూ విమర్శిస్తున్నారు. 10 సంవత్సరాల నుండి మధిర రైల్వే ఓవర్ బ్రిడ్జి మీద కనీసం రిపేరు కూడా చేయించనీ మీరు కేవలం గోడలకు రంగులు వేసి నిధులు జేబులో వేసుకున్న ఘనత మీదైతే ఈరోజు రైల్వే ఓవర్ బ్రిడ్జి కు మరమ్మత్తులు చేయించి ప్రజలందరూ కూడా సౌకర్యవంతంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి పై ఎటువంటి ఆటంకం లేకుండా ప్రయాణం చేసే విధంగా ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకొని పనులు పూర్తి చేయించగలిగారు. ఈ సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు,పట్టణ కాంగ్రెస్ నాయకుల ఎస్ కె జహంగీర్, తలుపుల వెంకటేశ్వర్లు, శాసనాల శ్రీను మొదలగు వారు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**–పలు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు ఆరా తీసిన కలెక్టర్**



హనుమకొండ, జూలై 23(వుదయం జిల్లా ప్రతినిధి) : హసన్ పర్తి మండలం చింతగట్టు క్యాంపు సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ) పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం రోజున తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీకి సంబంధించిన పళ్ళు రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యాలయానికి నిత్యావసర సరకుల సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు, ఇతర నిత్యావసర సరకులను తాజాగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. విద్యార్థినులకు తయారు చేసిన భోజన పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. డైనింగ్ హాలులో పాఠశాల విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థినుల కోసం వండిన భోజనం బాగుందని మెచ్చుకున్నారు. అనంతరం విద్యాలయంలో ఆటలు ఆడుకోవడానికి స్పోర్ట్స్ మెటీరియల్ ఉందా అని, ఆటలు ఆడుతున్నారా అని కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్యానికి సంబంధించిన హెల్త్ రికార్డ్స్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి, పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ఉద్యమం కు సిద్ధం కండి

**–పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి**

నారాయణపేట టౌన్ జూలై 23(వుదయం ప్రతినిధి) సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులు ఉద్యమానికి సిద్ధం కావాలని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు వై. జనార్ధన్ రెడ్డి పిలుపనిచ్చారు. ఆ సంఘం సభ్యత్వ నమోదు లో భాగంగా బుధవారం మరికల్ మండల కేంద్రం లోని ఉ న్నత బాలుర, బాలికల, గురుకుల, కేజీబీవీ, పెద్ద చింతకుంట, కన్మనూర్ పాఠశాల లో సందర్శించి సభ్యత్వం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ. ఉపాధ్యా య జేఏసీ కి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల పెండింగ్ బిల్లు ల కోసం ఇవ్వవలసిన 700 కోట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురించే స్తుందన్నారు. దీనికి నిరసన గా త్వరలో ఉద్యమ కార్యాచ రణ ప్రకటన వస్తుంది కావున అందరూ ఉ ద్యమం కు సిద్ధం కావాలి అని పిలుపు నిచ్చా రు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టినట్లు సి పి ఎస్ రద్దు చేయాలనీ, తక్షణమే 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ వర్తింప చేయాలనీ అన్నారు. ఉపాధ్యాయ సంక్షేమము కోసం పనిచేసే ఏకైక సంఘం పి ఆర్ టి యు సంఘం అని అన్నారు. ఉ పాధ్యాయ లోకం స్వచ్ఛందంగా సంఘం లో చేరి సంఘం ద్వారా సమస్య ల పరిష్కారం కోసం పని చేద్దాం అని కోరారు నారాయ ణ పేట జిల్లా లో విద్యార్థుల కు సరిపడ ఉపాధ్యాయు లు లేకపోవడం వల్ల అకాడమిక్



ఇన్స్ట్రక్టర్ ల ను నియమిం చాలని కోరడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమం లో మండల శాఖ అధ్యక్షులు నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి ముస్తఫా, రాష్ట్ర సహా అధ్యక్షులు నాగారత్న, బాలు నారాయణ, శ్రీనివాస్, అంజూమ్ ఆరా, జిల్లా ఉపాధ్యక్షులు రవి కుమార్, మండలం అధ్యక్షులు రామ్ రెడ్డి, సీనియర్ కార్యకర్తలు రవీందర్ రెడ్డి, భారతి, నర్సిమయ్య, సువర్ణ, వెంకటేష్, వెంకట్ రెడ్డి, శేఖరయ్య ఆయా పాఠశాల ల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

జయశంకర్ భూపాలపల్లి జులై 23(వుదయం ప్రతినిధి) గాంధీయ మార్గాన్ని ఆచరిస్తూ, నిరాడంబరతో పయనిస్తూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కొరకు అనునిత్యం శ్రమిస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యురాలు, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ మాజీ అధ్యక్షురాలు, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ జన్మదినం సందర్భంగా బుధవారం రేగొండలో మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బర్త్ డే వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేకు కోసి, వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతీయ నాయకురాలుగా ఉ న్న మీనాక్షి నటరాజన్ హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉంటూ, సింప్లిసిటీగా ఉంటుందన్నారు. ఆమె సాధారణ రీతిలో పార్టీ కార్యక్రమాలకు హాజరవ్వడం జరుగుతుందని, అటు ఢిల్లీకి వెళ్ళినా, ఇటు హైదరాబాద్ కు వచ్చినా ఫ్లైట్ లో కాకుండా రైలులో ప్రయాణం చేస్తుందని అన్నారు. 2029 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే ఏకైక లక్ష్యంగా మీనాక్షి నటరాజన్ అహర్నిశలు పనిచేస్తుందని ఎమ్మెల్యే



ఈ సందర్భంగా తెలిపారు. వారికి ఆ భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఎమ్మెల్యే వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం.

సత్తుపల్లి జూలై 23(వుదయం ప్రతినిధి) విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని,వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రోజు వేంసూరు మండలంలో బంద్ ప్రశాంతంగా నిర్వహించారు .ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వేంసూరు,కందుకూరు,వెంకటాపురం,మర్లపాడు గ్రామాల్లో స్కూల్స్ బంద్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు రమేష్,ఏఐవైఎఫ్ సత్తుపల్లి కన్వీనర్ షేక్. హమీద్ మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణ కొరకు విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం విద్యాశాఖ మంత్రిని నియమించాలని,పెండింగ్ స్కాలర్షిప్పులు విడుదల చేయాలని,పెండింగ్ రియంబర్స్మెంట్ వెంటనే ఇవ్వాలని,వామపక్ష విద్యార్థి సంఘాలు బందుకు పిలుపునిచ్చాయని,బందును విజయవంతం చేసిన విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న కాలంలో విద్యారంగ పరిరక్షణ కోసం విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం,ప్రభుత్వం తగిన విధంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని,పాఠశాలల్లో పిల్లలకు ఇస్తున్న మెనూ పెంచాలని,విద్యార్థులకు ఇచ్చే బియ్యాన్ని పెంచాలని హాస్టల్స్ లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని,వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు



పరిష్కారానికి నిరంతరం పోరాడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్కే. రంజాన్ బి,కార్యదర్శి రామలక్ష్మి మండల నాయకులు నారాయణ రావు,మారయ్య,ఏఐటీయూసీ నాయకులు వెంకటేశ్వరరావు,భాస్కర్,సూరమ్మ,పిల్లి బుచ్చాలు,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే 30 పడకల ఆసుపత్రి

**–మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు**



లక్షెట్టిపేట, జులై 23 (వుదయం ప్రతినిధి): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 30 పడగల సామాజిక ఆసుపత్రికి బీజం పడిన మాట నిజం కాదా? అని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ముక్కుసూటిగా ప్రశ్నించారు. బుధవారం పట్టణంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత బీ ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసుకుని అసెంబ్లీ సాధారణ ఎన్నికల అనంతరం ప్రారంభమైనంత మాత్రాన కర్త, కర్మ, క్రియ నేనే అని చెప్పుకోవడం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకే దక్కిందని ఏద్దేవా చేశారు. మా హయాంలో ఆరోగ్యశాఖ మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా రూ. 8 కోట్లపై చిలుకు నిధులతో నిర్మిస్తే ఇప్పుడు చివరి దశలో ఓపెనింగ్ చేసి సొమ్ముకరిది సోకొకరిదనే ప్రవర్తన ప్రేమ్ సాగర్ రావులో కనిపిస్తుందని వ్యంగాస్త్రాలు సంధించారు. జిల్లా అధికారులు కూడా మా ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన ఆసుపత్రి శిలాఫలకంను ఏ నిబంధనల మేరకు తొలగించారో తెలిపాలని, వెంటనే మా శిలాఫలకంను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిజంగా ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఎందుకు ప్రారంభించడం లేదో జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ఆసుపత్రిలోని పలు వార్డ్ లను పరిశీలించి రోగులకు అందుతున్న సౌకర్యాల గురించి వాకబు చేశారు. ఆసుపత్రిలో సరిపడినంత వైద్య సిబ్బంది లేరని జిల్లా కలెక్టర్ ను వీలైనంత త్వరలో సరిపడ సిబ్బందిని నియమించేలా కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మాజీ డీసీఎమ్మెస్ చైర్మన్ లు తిప్పని లింగయ్య,కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీ ఆర్ ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పాదం శ్రీనివాస్, చుంచు చిన్నయ్య, సర్పంచ్ లు గోళ్ల రవీందర్, సురేష్, పురుషోత్తం, సుధాకర్, మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్, మెట్టు కళ్యాణి రాజు, మండల యూత్ అధ్యక్షులు అంకతి గంగాధర్,ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ చాంద్, అన్వర్ ఖాన్, నాయకులు బత్తుల సత్తయ్య పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు నిర్మాణానికి భూమి పూజ.

**–ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

జగిత్యాల జూలై 23 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 11వ వార్డులో 20 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు కల్పించాలని 20 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి మంజూరు చేయటం జరిగిందన్నారు డబల్ బెడ్ రూం కాలనీలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల కు పైప్ లైన్ నీళ్ళు సదుపాయం కూడా కల్పించడం జరిగిందని గాంధీనగర్ లో 18 కోట్లతో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు చేయటం ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గాయన్నారు 16 కోట్ల తో జగిత్యాల తిప్పన్న పెట్ రోడ్డు మంజూరు చేయటం జరిగిందని 11వ వార్డులో మహిళా సంఘం భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని ధరూర్ క్యాంప్ లో 5 కోట్ల తో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు ప్రజలందరి సహకారంతో జగిత్యాల పట్టణ అభివృద్ధి సాధ్యమన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ నాయకులు ఆడువాల



లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ బాలే లత శంకర్ పడిగెల చంద్రయ్య నక్క గంగాధర్ పరంకుశమ్ క్రాంతి రూట్ల రాజేష్ సుజయ్ బొల్లరపు మహేష్ గజ్జెల శంకర్ మాజీ కౌన్సిలర్లు వార్డు నాయకులు అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు